٤ ـ كِتَابُ آدَابِ النَّوْمِ وَالإِضْطِجَاعِ وَالْقُعُوْدِ وَالْمَجْلِسِ وَالْجَلِيْسِ وَالرُّؤْيَا

నాల్గవ ప్రకరణం

నిద్రపోవటం, పడుకోవటం, కూర్చోవటం, సమావేశం, ఇతరులతోపాటు కలిసి కూర్చోవటం స్వప్నాలకు సంబంధించిన ఆదేశాలు

127వ అధ్యాయం

١٤٧ ـ بَابُ مَا يَقُوْلُهُ عِنْدَ النَّوْمِ

నిద్రపోయేటప్పుడు చేయవలసిన ప్రార్థనలు

٨١٤ ـ عن البَرَاءِ بنِ عَازِبٍ رضي الله عنهما قال: كَانَ رسولُ اللهِ ﷺ إذا أَوَى إلى فِرَاشِهِ نَامَ عَلَى شِقِّهِ الأيمَنِ، ثُمَّ قال: «اللَّهُمَّ! أَسْلَمْتُ نَفْسِي إِلَيْكَ، وَوَجَّهْتُ وَجْهِي إِلَيْكَ، وَفَوَّضْتُ أَمْرِي إِلَيْكَ، وَأَلْجَأْتُ ظَهْرِي إِلَيْكَ، رَغْبَةً وَرَهْبَةً إِلَيْكَ، لَا مَلْجَأَ وَلَا مَنْجَى مِنْكَ إِلَّا إِلَيْكَ،

814. హజ్రత్ బరా ఇబ్నె ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) పడక మీద మేను వాల్చినప్పుడు కుడివైపు తిరిగిపడుకొని ఈ విధంగా ప్రార్థించే వారు:

"అల్లాహుమ్మ అస్లమ్తు నఫ్సీ ఇలైక, వ వజ్జహ్తు వజ్హీ ఇలైక, వ ఫవ్వజ్తు అమ్రీ ఇలైక, వ అల్జాతు జహ్రీ ఇలైక రగ్బతన్ వ రహ్మతన్ ఇలైక, లా మల్జఅ వలా మన్జా మిన్క ఇల్లా ఇలైక ఆమన్తు బికితాబికల్లజీ అన్జల్త వ నబియ్యికల్లజీ అర్సల్త."

(దేవా! నేను నా స్వయాన్ని నీకు సమర్పించుకుంటున్నాను. నా ముఖాన్ని నీ వైపుకు తిప్పుకున్నాను. నా వ్యవహా

آمَنْتُ بِكِتَابِكَ الَّذِي أَنْزَلْتَ، وَنَبِيِّكَ الَّذِي أَرْسَلْتَ». رواه البخاري بهذا اللفظ في كتاب الأدب من صحيحه.

రాలన్నీ నీకు అప్పగించాను. నిన్ను కోరుకుంటూ, నీ ఆగ్రహానికి భయపడుతూ నీ శరణుజొచ్చాను. నీవు ఆశ్రయమిస్తే తప్ప మరెక్కడా ఆశ్రయం లేదు. నీవు రక్షణ కల్పిస్తే తప్ప రక్షణ పొందటానికి మరో చోటులేదు. నేను నీవు అవతరింపజేసిన గ్రంథాన్ని విశ్వసించాను. నీవు పంపిన ప్రవక్తను నమ్మాను).

(ఇమామ్ బుఖారీ (రహ్మలై) ఈ హదీసును ఈ వాక్యాలతో తన సహీహ్ గ్రంథంలోని సంస్కార ప్రకరణంలో పేర్కొన్నారు).

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ప్రతి రోజు రాత్రి పడుకోబోయేముందు తమ విశ్వాసాన్ని, తమ ఇస్లాం ధర్మాన్ని, తాము అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని గురించి ఆత్మపరిశీలన చేసుకుంటూ ఉండాలని ఈ హదీసులో బోధించబడింది. ప్రతి ముస్లిం ఈ విధంగా రాత్రి పూట ఆత్మపరిశీలన చేసుకుంటూ ఉంటే పగటిపూట పనివేళల్లో కూడా అతనికి దైవాదేశాలు తప్పకుండా గుర్తుంటాయి. దీనిగురించి మరిన్ని వివరాల కొరకు 7వ అధ్యాయంలోని 80వ హదీసు చూడండి.

٨١٥ - وعنه قال: قال لي رسولُ اللهِ ﷺ: «إذا أَتَيْتَ مَضْجَعَكَ فَتَوَضَّأْ وُضُوءَكَ للصَّلاةِ، ثُمَّ اضْطَجِعْ عَلى شِقِّكَ الأيمَنِ، وَقُلْ..» وَذَكَرَ نَحْوَهُ، وفيه: «وَاجْعَلْهُنَّ آخِرَ مَا تَقُولُ» متفق عليه.

815. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) నాకు ఇలా ఉపదేశించారు:

“నువ్వు పడకమీదకు వెళ్ళదలచుకున్నప్పుడు నమాజ్ కోసం వుజూ చేసుకునే విధంగా వుజూ చేసుకో. ఆ తర్వాత కుడి వైపుకు తిరిగి పడుకొని ఈ విధంగా ప్రార్థించు... (ఇంతకు ముందు హదీసులో పేర్కొన్న ప్రార్థన).

ఈ హదీసులో ఈ వాక్యం అదనంగా ఉంది: ఈ ప్రార్థనా వాక్యాలు నీ తుది పలుకులు కావాలి (అంటే. ఈ ప్రార్థన తరువాత నీ నోటి నుంచి ఎలాంటి ప్రాపంచిక విషయాలూ వెలువడరాదు).

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని వుజూ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని దైవధ్యాన ప్రకరణం)

٨١٦ ـ وعن عائشةَ رضيَ الله عنها قالت: كَانَ النَّبِيُّ ﷺ يُصَلِّي مِنَ اللَّيْلِ إِحْدَى عَشْرَةَ رَكْعَةً، فَإِذَا طَلَعَ الْفَجْرُ صَلَّى رَكْعَتَيْنِ خَفِيفَتَيْنِ، ثُمَّ اضْطَجَعَ عَلَى شِقِّهِ الأَيْمَنِ حَتَّى يَجِيءَ الْمُؤَذِّنُ فَيُؤْذِنَهُ. متفقٌ عليه.

816. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట పదకొండు రకాతుల (తహజ్జుద్) నమాజ్ చేసేవారు. ఉషోదయం కాగానే సంక్షిప్తంగా రెండు రకాతుల నమాజ్ చేసేవారు. ఆ తర్వాత కుడి వైపుకు తిరిగి పడుకునేవారు. ఆఖరికి ముఅజ్జిన్ వచ్చి ఫజ్ర్ నమాజ్‌కు వేళ అయిందని ఆయనకు తెలియపరిచేవాడు.

(బుఖారీ - ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట చేసే (ఖియాముల్లైల్ లేక తహజ్జుద్) నమాజు గురించి వివరించబడింది. విత్ర్‌తో కలిపి ఆ నమాజు మొత్తం పదకొండు రకాతులతో కూడి ఉండేదని ఆయనగారి సతీమణి హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) తెలిపారు. ఈ ఉల్లేఖనం సహీహ్ బుఖారీ గ్రంథంలో ఉంది. దాని ప్రకారం ఆయన రమజాన్ మాసంలోనయినా, ఇతర మాసాల్లోనయినా రాత్రిపూట చేసే నమాజు పదకొండు రకాతుల కంటే ఎక్కువ చేయలేదు. ఎనిమిది రకాతులు ఖియాముల్లైల్ (దీనినే రమజానేతర మాసాల్లో తరావీహ్ అంటారు) మరియు మూడు రకాతులు విత్ర్. మొత్తం కలిపి పదకొండు రకాతులు.

ఫజ్ర్‌పూట రెండు రకాతుల సున్నత్ నమాజ్ చేసి కుడి ప్రక్కకు తిరిగి కాసేపు పడుకోవటం సున్నత్ అని కూడా పై హదీసు ద్వారా బోధపడుతోంది.

817. హ్రజత్ హుజైఫా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట తన పడకమీదకు చేరుకున్నాక తన (కుడి) చెంపక్రింద చెయ్యి పెట్టుకొని, "అల్లాహుమ్మ బిస్మిక అమూతు వ అహ్'యా" (దేవా! నేను నీ పేరుతోనే మరణిస్తున్నాను. తిరిగి నీ పేరుతోనే బ్రతుకుతాను) అని ప్రార్థించేవారు. తర్వాత నిద్ర మేల్కొన్నప్పుడు, "అల్‌హమ్దు లిల్లాహిల్లజీ అహ్'యానా బాదమా అమాతనా వ ఇలైహిన్నుషూర్" (స్తోత్రాలన్నీ అల్లాహ్‌కే శోభిస్తాయి. ఆయన మమ్మల్ని మరణింపజేసిన తర్వాత తిరిగి బ్రతికించాడు. ఏదో ఒకరోజు మేమంతా ఆయన వైపుకే మరలిపోవలసి ఉన్నది)" అని పలికేవారు. *(బుఖారీ)*

٨١٧ ـ وعن حُذَيْفَةَ رضي الله عنه قال: كان النبيُّ ﷺ إذا أخذَ مَضْجَعَهُ مِنَ اللَّيْلِ وَضعَ يَدَهُ تحتَ خدِّهِ، ثُمَّ يقُولُ: «اللَّهُمَّ! بِاسْمِكَ أَمُوتُ وَأَحْيَا» وَإذا اسْتَيقَظ قالَ: «الحَمْدُ للهِ الَّذِي أَحْيَانَا بَعْدَ مَا أَمَاتَنَا وَإلَيْهِ النُّشُورُ» رواه البخاري.

(సహీహ్ బుఖారీలోని ప్రార్థనల ప్రకరణం)

818. తన తండ్రి తనకు ఈ విధంగా చెప్పారని హ్రజత్ యయీష్ బిన్ తిఖ్‌ఫా గిఫారీ (రజి) తెలియజేశారు : నేనొకసారి మస్జిద్‌లో బోర్లాపడుకొని ఉండగా ఎవరో తన కాలుతో నన్ను కదుపుతూ, "ఇలా పడుకుంటే దేవుడు ఆగ్రహిస్తాడు" అని అంటున్నారు. లేచి చూస్తే నా ప్రక్కన దైవప్రవక్త (సల్లం) ఉన్నారు. (అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

٨١٨ ـ وعن يَعِيشَ بنِ طِخْفَةَ الغِفَارِيِّ رضي الله عنه قال: قال أبي: بَيْنَمَا أَنَا مُضْطَجِعٌ في المَسْجِدِ على بَطْني إذا رَجُلٌ يُحَرِّكُني بِرِجْلِهِ فقال: «إنَّ هٰذِهِ ضِجْعَةٌ يُبْغِضُهَا اللهُ» قال: فَنَظَرْتُ، فإذا رسولُ اللهِ ﷺ. رواه أبو داود بإسنادٍ صحيحٍ.

(సుననె అబూ దావూద్‌లోని నిద్ర ప్రకరణం)

ముఖ్యాంశాలు

బోర్లా పడుకోవటం అత్యంత అసహ్యకరమైన చేష్ట. సభ్యత సంస్కారాలకు విరుద్ధం. అంతేకాదు, నైతికంగా, వైద్యపరంగా కూడా దానివల్ల ఎన్నో నష్టాలున్నాయి.

819. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఎవరయినా ఒకచోట కూర్చొని అక్కడ దేవుణ్ణి స్మరించకపోతే దేవుని తరఫునుండి ఆ చోటు అతని పాలిట తలవంపుగా పరిణమిస్తుంది. ఎవరయినా ఒకచోట పడుకొని అక్కడ దేవుణ్ణి స్మరించకపోతే దేవుని తరపు నుండి ఆ చోటు అతని పాలిట తల వంపుగా పరిణమిస్తుంది. (అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారా లతో ఉల్లేఖించారు).

٨١٩ ـ وعن أبي هريرةَ رضي الله عنه عن رسولِ اللهِ ﷺ قال: «مَنْ قَعَدَ مَقْعَداً لَمْ يَذْكُرِ اللهَ تعالى فِيهِ، كَانَتْ عَلَيْهِ مِنَ اللهِ تعالى تِرَةٌ، وَمَنِ اضْطَجَعَ مَضْجَعاً لا يَذْكُرُ اللهَ تعالى فِيهِ، كَانَتْ عَلَيْهِ مِنَ اللهِ تِرَةٌ» رواه أبو داود بإسنادٍ حسن.

«التِّرَةُ» بكسر التاءِ المثناة من فوق، وهي: النَّقْصُ، وَقِيلَ: التَّبِعَةُ.

(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)